# 20 ఏళ్ళ దాకా నిద్రలో ఉండండి

**- వైసిపి అధినేత జగన్‌పై నాగబాబు సెటైర్లు - హర్షాతిరేకాలు వ్యక్తం చేసిన అశేష జనం**



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడలో జరుగుతున్న జనసేన జయకేతనం సభకు భారీ ఎత్తున ప్రజలు హాజరయ్యారు.జనసేనపార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఈ సభను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈసభకు హాజరైన మెగా బ్రదర్,జనసేనపార్టీనేతకొణిదెలనాగబాబు మాట్లాడుతూ.. వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నేతలపై సెటైర్లు వేశారు. సినిమాలో కమిడియన్స్‌లా.. ఇక్కడ వైసీపీ వాళ్లు కామెడీ చేస్తున్నారని అన్నారు. ఇటీవలె కళ్లు మూసుకుంటే9 నెలల కాలంవెళ్లిపోయిందని,మరికొన్నిరోజులు కళ్లు ముసుకుంటే మిగిలిన టైమ్ అయిపోతుందని వైసీపీ నేత అంటున్నారని, మీరు అలాగే ఇంకో 20, 30 ఏళ్ల నిద్రపోతూ

- తరువాయి 2లో..

18వ
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
శనివారం,15 మార్చి 2025



# అవమానించారు.. అయినా నిలబడ్డా..




**- అవమానాలను భరించి ఒక్కడినే పోరాటం చేశా..**
**- నాలుగు దశాబ్దాల టిడిపిని, కేంద్రంలో ఎన్డీఏని నిలబెట్టాం...**
**- జనసేన పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్**
**- జనసేన ఆవిర్భావ సభకు జయకేతనం సభగా నామకరణం**
**- జనసేన ఆవిర్భావ సభకు భారీగా తరలివచ్చిన జనసైనికులు, వీర మహిళలు**

**పిఠాపురం,మేజర్‌న్యూస్** :గత 12 సంవత్సరాలుగా ఎన్నో అవమానాలను భరించానని, నిలబడ్డానని, అవమానాలను తట్టుకుని ముందడుగు వేశానని జనసేన పార్టీ అధ్యక్షులు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు. జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ పిఠాపురం మండలం చిత్రాడ గ్రామ శివారున ఉన్న ఒక ప్రైవేటు వెంచర్ నందు భారీ స్థాయిలో నిర్వహించారు. సభకు భారీ ఏర్పాట్లు చేశారు.

జనసేన ఆవిర్భావ సభకు రాష్ట్ర నలుమూలల నుండి జన సైనికులు వీర మహిళలు హాజరయ్యారు. జనసేన 12వ ఆవిర్భావ సభకు జయకేతనం సభగా నామకరణం చేశారు. ప్రాంగణ ముఖ ద్వారాలకు డొక్కా సీతమ్మ ముఖద్వారం, రావు సూర్యారావు బహుదూర్ ముఖద్వారం లుగా నామకరణం చేశారు.పార్టీఆవిర్భావ సభలో... జనసేన అధ్యక్షులు, పిఠాపురంఎమ్మెల్యే రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ మాట్లాడుతూ... ఒక్కడినే పార్టీని స్థాపించినప్పుడు ఎన్నో అవమానాలను ఎదుర్కొన్నానని, తొడలు కొట్టారని, మీసాలు మేలేసారని, జబ్బలు చరిచారని, వాటన్నిటిని తట్టుకొని నిలబడ్డానని, వీర మహిళలను ఇబ్బంది పెట్టారని, గొంతేత్తితే జనసైనికులపై కేసులు పెట్టారని, అసెంబ్లీ గేటు కూడా తాకనివ్వనని చాలెంజ్ చేశారని అన్నారు. వాటన్నిటిని తట్టుకొని అవమానాలు భరించి ఒక్కడినే పోరాటం చేశానని, నిలబడ్డానని, 100 శాతం స్ట్రైక్ రేటుతో 21 ఎమ్మెల్యేలు, 2 ఎంపీలను గెలిపించుకోవడం జరిగిందన్నారు. 40 సంవత్సరాలటిడిపినినిలబెట్టామని,కేంద్రంలోఎన్డీఏను నిలబెట్టానన్నారు.

తనకు ఇతర రాష్ట్రాల్లో కూడా అభిమానులు ఉన్నారని, అక్కడ వారి తరఫున ప్రచారానికి వెళ్ళినప్పుడు 95 శాతం సీట్లను సాధించడం జరిగిందన్నారు. తను ఎప్పుడు రాజకీయాల్లోకి వస్తానని ఎవరు ఊహించలేదని, అనేక విషయాలుతనను ప్రభావితంచేసి రాజకీయాల్లోకి వచ్చేలా చేసాయన్నారు. పుస్తక పఠనమే తనకు ప్రేరేపితమన్నారు. డిగ్రీ పూర్తి చేస్తే పోలీస్ అధికారిగా రిటైర్ అవుతానని నాన్న అనే వారని, కానీ నేను డిగ్రీ పూర్తి చేయలేకపోయానని అన్నారు. చంటి సినిమాలో హీరోయిన్ మీనాలా నన్నుపెంచారని,కానీ ఎవరు ఊహించని విధంగా... గుండె ధైర్యమే ఊపిరిగా...ఒక మధ్య తరగతి కుటుంబానికి చెందిన వ్యక్తిగా, ప్రజా సమస్యలను చాలా దగ్గరగా చూసిన వ్యక్తిగా ఒక సామాన్యుడిగా రాజకీయాల్లోకి వచ్చానన్నారు. ఇప్పుడు దేశమంతా మన వైపు చూస్తుందన్నారు. తనకు డాక్టరేట్‌లు, డిగ్రీలు లేకపోయినా బలమైన ఐడియాలజీఉందని, జ్ఞాన సముపార్జనకు నిరంతరం కష్టపడ్డానని, వీరుల చరిత్రను చదివానని,దశాబ్ద కాలం పాటు పార్టీని నడపాలంటే ఎంత అనుభవం కావాలో జయ కేతనం ద్వారా తెలుస్తుందన్నారు. ఎలా పడితే అలా మార్చేసుకుంటాడని ఒక జర్నలిస్ట్ రాశారని, సినిమాలు చేసేవాడికి ఐడియాలజీ ఎక్కడదని విమర్శించారని, పుస్తక పఠనం ద్వారా తనుసంపాదించిన జ్ఞాన సముపార్జన తనను ఇంతటి వాడిని చేసిందన్నారు. 11సంవత్సరాలుగా అనేక ఇబ్బందులు పడి పార్టీని నడిపిస్తున్నానని చెప్పారు. నా కోసం, జనసేన పార్టీ కోసం నిలబడిన ప్రతి ఒక్క జన సైనికునికి, వీరమహిళలకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు

- తరువాయి 2లో..

## శ్రీ సత్యదేవుని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి



**అన్నవరం,మేజర్‌న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దర్శనార్థం తెలంగాణా రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.వి.శ్రవణ్ కుమార్ స్వామివారి సన్నిధికి విచ్చేశారు. ముందుగా ఆలయ అధికారులు దేవస్థానం పిఆర్‌ఒ దామోర్ల కృష్ణారావు స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితుల వేద ఆశీర్వచనం అందించుగా దేవస్థానం అధికారులు స్వామివారి ప్రసాదం చిత్రపటం అందజేశారు.

## రమణీయం కమనీయం శ్రీనివాసుని కళ్యాణం





**ఎటపాక,మేజర్‌న్యూస్ :** శ్రీ వేంకటేశ్వరుని కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం వెంకటరెడ్డిపేట, గుండాల కాలనీ గ్రామాల్లో ఉన్న శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయాలలో శుక్రవారం అంగరంగ వైభవంగా అలివేలు మంగ, పద్మ సమేత శ్రీ వెంకటేశ్వర కల్యాణ మహోత్సవం భక్త జనుల జయజయ ధ్వనాల మధ్య వేద పండితుల వేద మంత్రోచ్చారణలతో నేత్రపర్వంగా సాగింది. శ్రీనివాసుని కల్యాణాన్ని కనులారాచూసిభక్తులు పరవశించి పోయారు.ఈవేడుకను తిలకించేందుకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.మధ్యాహ్నం 2 గంటలకు ఆలయం నుంచి అలివేలు మంగ,పద్మ సమేత వెంకటేశ్వర స్వామివారిని పల్లకిలో ప్రత్యేకంగా కల్యాణ మండపానికి తీసుకొచ్చారు. రక్షణ కంకణం, యాజ్ఞోపవీత ధారణం, చేసి బెల్లం, పెరుగు, తేనె కలిపిన నైవేద్యంతో మధుపర్కం కార్యక్రమం నిర్వహించారు.కల్యాణంలో ముఖ్య ఘట్టమైన అలివేలు మంగ, పద్మావతి

- తరువాయి 2లో..

# విద్యతోనే సమాజాభివృద్ధి





- ఎమ్మెల్యే బండారు
- విరాళాలతో పాఠశాల భవనం పూర్తి చేసిన గ్రామస్తులకు ఎమ్మెల్యే ప్రశంస


**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** విద్యాభివృద్ధితోనే సమాజం అభివృద్ధి చెందుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం మెర్లపాలెం శివారు వాసంశెట్టివారి పాలెంలో పాఠశాల భవనాన్ని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. అనంతరం గ్రామ సర్పంచ్ మెర్ల రాము అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ గత ప్రభుత్వం సకాలంలో పాఠశాల భవనానికి నిధులు జమ చేయకపోయినా విద్యార్థులు సొంత భవనం లేక పడుతున్న ఇబ్బందులు గుర్తించి వాసంశెట్టి వారి పాలెంకు చెందిన స్థానికులు సొంత విరాళాలతో పాఠశాల భవనం పూర్తి చేయడం అభినందనీయమని అన్నారు. పేద మధ్య తరగతికి వర్గాలకు చెందిన వాసంశెట్టివారి పాలెంకు చెందిన స్థానికులు విశాల హృదయంతో విద్య యొక్క అవసరాన్ని గుర్తించి పాఠశాల భవనానికి విరాళాలు సేకరించి పాఠశాల భవనం పూర్తి చేసిన విధానాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. అలాగే మానవ వనరులు ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ వినూత్న ఆలోచనలతో రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా వ్యవస్థను కొత్త పుంతలు తొక్కించనున్నారని అన్నారు. ప్రతి గ్రామంలోనూ మోడల్ స్కూల్స్ ఏర్పాటు చేసి కార్పొరేట్ కళాశాలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల ను తీర్చిదిద్దేందుకు నారా లోకేష్ కృషి చేస్తున్నారని అన్నారు. వచ్చే మే నెల నుంచి రాష్ట్రంలో తల్లికి వందనం పథకం ద్వారా పాఠశాలలకు వెళ్లే ప్రతి విద్యార్థికి ఆర్థిక సాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తుందని అన్నారు.

పాఠశాల భవనం ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు చిన్నారులు ఘనస్వాగతం పలకగా మహిళలు హారతి ఇచ్చి స్వాగతం పలికారు. వాడపల్లి రి సర్వేలో తమ భూములను 22ఎ, ఫ్రీ హోల్డ్ జాబితా నుంచి తొలగించి సమస్య పరిష్కరించాలని మెర్లపాలెం గ్రామ రైతులు ఎమ్మెల్యే బండారు సత్యానందరావుకు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు, రావులపాలెం మండల టిడిపి అధ్యక్షుడు గుత్తుల పట్టాభిరామారావు, మాజీ డిసిపి ఛైర్మన్ కె.వి.సత్యనారాయణ రెడ్డి, తెలుగు అధ్యక్షుడు సతీష్ రాజు, ఎంపీడీఓ రామన్, మండల విద్యా శాఖాధికారులు వరప్రసాద్, సాహెబ్, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ కేత వెంకటేశ్వరరావు, టిడిపి నాయకులు మల్లవరపు నాగరాజు, మెర్ల లక్ష్మీపతి, వాసంశెట్టి నరేష్, గుత్తుల రమేష్, గుత్తుల మధు, కొండబాబు,కేతా సత్యనారాయణ పాల్గొన్నారు.

# కార్యదర్శిగా బాధ్యతాయుతంగా పనిచేసిన వ్యక్తి సుబ్బారావు

- ఎమ్మెల్యే నల్లమిల్లి

**అనపర్తి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఉద్యోగి అంటే ఇటు ప్రజలకు, అటు ప్రభుత్వానికి మధ్య వారిదిగా పనిచేస్తూ ప్రజల అవసరాలకు అనుగుణంగా వ్యవహరిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే ప్రధాన లక్ష్యమని, అటువంటి ప్రభుత్వ ఉద్యోగుగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ఇప్పటి వరకు బాధ్యత యుతంగా వ్యవహరించిన వ్యక్తులలో నరాలశెట్టి సుబ్బారావు ఒక్కరని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. పొలమూరు పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిగా నరాలశెట్టి సుబ్బారావు పదవి విరమణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నరాలశెట్టి సుబ్బారావు దంపతులను అభినందించి, వారిని సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ



ఉద్యోగికి పదవి విరమణ తప్పదని, పదవి విరమణ తర్వాత సుబ్బారావు శేష జీవితం సంతోషంగా సాగాలని కోరుకుంటున్నట్లు ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, వివిధ పంచాయతీల కార్యదర్శులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పవన్ గెలుపు తమ వలనే అనుకుంటే వారి "ఖర్మ"

- జనసేన ఆవిర్భావ సభలో నాగబాబు



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** పిఠాపురంలో పవన్ కళ్యాణ్ విజయానికి తామే కారణమని ఎవరైనా అనుకుంటే... అది వారి "ఖర్మ" అని జనసేన పార్టీ సీనియర్ నాయకులు, మెగా బ్రదర్ నాగబాబు అన్నారు. జనసేన పార్టీ 12 ఆవిర్భావ సభలో నాగబాబు మాట్లాడుతూ... పిఠాపురం నియోజకవర్గంలో పవన్ కళ్యాణ్ విజయం ఎన్నికలకు ముందే ఖాయమైందని, ఎన్నికల సమయంలో తనకు తన బృందానికి పవన్ కళ్యాణ్ ఎన్నికల బాధ్యతలను అప్పగించారని, అది కేవలం మేము పనిచేసామన్న మా సంతృప్తి కొరకు అప్పగించిన బాధ్యతలే తప్ప మరేమి కాదన్నారు. పిఠాపురం నియోజకవర్గ ప్రజలు పవన్ కళ్యాణ్ ను గెలిపించాలని ఎన్నికలకు ముందే నిశ్చయించుకున్నారని, ఎవరైనా పవన్ కళ్యాణ్ గెలుపు కోసం పనిచేశామని కాని, విజయానికి మేమే కారణమని గాని అనుకుంటే అది వారి "ఖర్మ" అంటూ... వ్యాఖ్యానించారు. పవన్ కళ్యాణ్ విజయానికి కారణం కేవలం పిఠాపురం నియోజకవర్గ ఓటర్లు మాత్రమేనని అన్నారు. జనసేన ఆవిర్భావ సభ వేదికపై మెగా బ్రదర్ నాగబాబు చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. గత ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ విజయానికి తాను ఎంతో కష్టపడి పని చేశానని మాజీ ఎమ్మెల్యే వర్మ అనేక సందర్భాల్లో చెప్పారు. నాగబాబు చేసిన వ్యాఖ్యలు తమ నాయకుడిని ఉద్దేశించి చేసినవేనని, ఇది మంచి పద్ధతి కాదని సోషల్ మీడియా వేదికగా పిఠాపురం టిడిపి నాయకులు మండిపడుతున్నారు. ఆవిర్భావ సభలో మెగా బ్రదర్ నాగబాబు చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు నియోజకవర్గంలో కొత్త చర్చకు దారి తీసాయి.ఈ వ్యాఖ్యలపై మాజీ ఎమ్మెల్యే వర్మ ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాలి.

## 20 ఏళ్ళ దాకా నిద్రలో ఉండండి

మొదటిపేజి తరువాయి

అప్పుడప్పుడు కలవరిస్తూ ఉండండి, మిమ్మల్ని ఎవరూ డిస్టబ్ చేయరంటూ సెటైర్లు పేల్చారు.నాగబాబు మాట్లాడుతున్న సమయంలో సభ దద్దరిల్లిపోయింది. వైసీపీ పార్టీపై విమర్శలు చేస్తుం టే.. అంతా చప్పట్లతో నాగబాబుకు మద్దతు తెలిపారు. ఈ సభ శు క్రవారం 4 గంటలకు ప్రారంభమైంది. 250 మంది కూర్చునేలా సభా వేదిక, ప్రత్యేక గ్యాలరీలు ఏర్పాటు చేశారు. భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే 70 సీసీ కెమెరాలు, 15 డ్రోన్లతో పర్యవేక్షణ 250 మంది కూర్చునేలా సభా వేదిక, ప్రత్యేక గ్యాలరీలు సభా ప్రాంగణంలో 15 ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేశారు.

## అవమానించారు..అయినా నిలబడ్డా..

మొదటిపేజి తరువాయి

చెబుతున్నానన్నారు. జనసేన ఆవిర్భావ సభ జరుపుకుంటున్న రోజే హోలీ పండుగ కూడా రావడం భగవంతుడి నిర్ణయమన్నారు. సభ విజయవంతం కావడానికి పనిచేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానన్నారు. ఓజి సినిమా నినాదాలు చేసిన జనసైనికులను సున్నితంగా హెచ్చరించారు.పార్టీసభలో సినిమా నినాదాలు చేయకూడదని వారించారు. రాజకీయాల్లో బలమైన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఆయన తనయుడు లోకేష్‌కు ధన్యవాదాలు తెలుపుకుంటు న్నానన్నారు. **దాహార్తి తీర్చిన జనసైనికులు...**సభకు వచ్చేవారికి ఎక్కడికక్కడ మజ్జిగ, మంచినీరు అందించే కార్యక్రమం చేపట్టారు. సభకు వచ్చిన వారికి భోజన ఏర్పాట్లు చేశారు. సభ ప్రాంగణం నుండి అటు ఇటు కిలోమీటర్ దూరం వరకు మజ్జిగ, మంచినీరు కేంద్రాలతో పాటు చల్లదనాన్ని అందించే పుచ్చకాయ ముక్కలను భారీగా పంపిణీ చేశారు. భోజన కేంద్రాలు ఏర్పాటు చేసి భోజన సదుపాయం కల్పించారు. **అందరికీ ఆహ్వానం... కొందరికే అనుమతి...**జనసేన పార్టీ ఆవిర్భావ సభ భారీ స్థాయిలో జరుగుతున్నందున అందరూ హాజరుకావాలని భారీ ప్రచారం నిర్వహించి అందరికీ ఆహ్వానం అందించారు. కానీ వారిని విభాగాల వారీగా విడగొట్టి ఎంట్రీ పాసులను అందించారు. వివిఐపి, విఐపి, పిఠాపురం ఎమ్మెల్యే గారి తాలూకా, మీడియా, ఆల్ యాక్సెస్, క్రూ... ఇలా వివిధ రకాల పాస్ లను అందించారు. పాస్‌లు దక్కినవారు లోపలికి దర్జాగా వెళ్లొచ్చు అనుకుంటే... సభా ప్రాంగణం ద్వారం వద్ద పోలీసుల నుంచి వారికి చుక్కెదురయింది. ఎటువంటి పాస్‌లు చూపించినాసభాప్రాం గణంలోపలికి అనుమతించకపోవడంతో... వారం తా నిరసన వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన వారికి కనీసం పాస్‌లు సైతం దక్కకపోవడంతో అసంతృప్తి వ్యక్తం చేశారు.**ఊపిరి అందక అస్వస్థతకు గురై..**సభా ప్రాంగణం వద్ద భారీగా జన సందోహంతో కిక్కిరిసిపోవడంతో..ఊపిరి అందక కొంత మంది అస్వస్థతకు గురయ్యారు. తీవ్ర అస్వస్థతకు గురైన వారిని అంబులెన్స్ ల ద్వారా... ఆసుపత్రికి తరలించారు. సభా ప్రాంగణం ముఖ ద్వారాల వద్ద మెడికల్ క్యాంపును ఏర్పాటు చేశారు.

## రమణీయం కమనీయం శ్రీనివాసుని కళ్యాణం

మొదటిపేజి తరువాయి

వెంకటేశ్వర స్వామివారికి జీలకర్ర, బెల్లం పెట్టి అనంతరం మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చారణతో మాంగళ్య ధారణ జరిపించారు. నూతన వధువువరులకు భక్తులు కట్న కానుకలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కల్యాణ వేడుకను గొట్టుపుళ్ళ రాజా గోపాల్ చార్యులు, చక్రవర్తుల రఘునాథ చార్యులు, భారద్వాజ చార్యులు, ఆలయ కమిటీ నిర్వహణ, ఈవో దేవస్థానం ఆధ్వర్యంలో ప్రధాన అర్చకులు, రఘు పొంగువ చార్యులు, గొట్టుపుల్ల రాజ్ గోపాల్ చార్యులు, పొడిచేతి అభిరామ చార్యులు, వరుణ్ చార్యులు, గుండాల కాలనీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రధాన పూజారి నాంపల్లి జీతీష్ కుమార్ చారి ఆధ్వర్యంలో కళ్యాణం నిర్వహించారు. భక్తుల కొరకు వెంకటరెడ్డిపేట వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద భద్రాచలం కూరగాయల మార్కెట్, వెంకటేశ్వర రైస్ మిల్ యాజమాన్యం వెంకన్న, అద్దంకి వారి కుటుంబ సభ్యులు ఆధ్వర్యంలో వెంకట రెడ్డిపేటలో, గుండాల కాలనీ ఆలయం వద్ద ఏసుపాక వెంకటేశ్వర్లు, ఏసుపాక రాంబాబు మరియు కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కల్యాణ మహో త్సవం సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశారు. వెంకటేశ్వరస్వామి ఆలయాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎటపాక సీఐ కన్నప్ప రాజు నేతృత్వంలో, ఎస్సై అప్పల రాజు ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన ఆలయ కమిటీ సభ్యులు సాయిబాబు, మాదిరెడ్డి క్రిష్ణ బాబు, మాదిరెడ్డి మధు, మాదిరెడ్డి శ్రీనివాస్, సురేంద్ర బ్రదర్స్, ఇర్ప అజయ్, బొగ్గ వెంకటేష్, పాయం జోగయ్య, ఇర్ప సత్యం, సరియం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రోబోటిక్ అప్లికేషన్ల అభివృద్ధి, ఎంబెడెడ్ బోర్డుల రూపకల్పనపై శిక్షణా కార్యక్రమం





కాకినాడ,మేజర్‌న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో ఇండస్ట్రీ ఇనిస్టిట్యూట్ ఇంటరాక్షన్ ప్లేస్‌మెంట్ & ట్రైనింగ్ (ఐఐఐపి&టి) డైరెక్టరేట్ మరియు యుసిఇకె ఈసిఈ విభాగం ఆధ్వర్యంలో కోయంబత్తూర్‌లోని జీకర్స్ ఎంప్లాయిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో "రోబోటిక్ అప్లికేషన్‌ల కోసం కస్టమ్ ఎంబెడెడ్ బోర్డ్‌ను అభివృద్ధి చేయడం" అనే అంశంపై జాతీయ స్థాయి ఎస్పార్క్-2025 టెక్నికల్ సింపోజియంలో భాగంగా మూడు రోజులపాటు విద్యార్థులకు నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం శుక్రవారం ఉదయం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ప్రిన్సిపాల్ ఆఫీస్ సెమినార్ హాలు నందు ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్ ముఖ్యఅతిథిగా విచ్చేయగా గౌరవ అతిథులుగా యుసిఇకె ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్ రావు, రీసోర్స్‌పర్సన్స్‌గా జీకర్స్ ఎంప్లాయిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతి నిధులు కె.శనక్కియాన్,ఎస్.సెల్వకుమార్‌లు విచ్చేశారు. ఐఐఐపి&టి డైరెక్టర్ ప్రొ.బి.టి.కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ శిక్షణా కార్యక్రమానికి ఈసిఈ విభాగాధిపతి డా.బి.లీలాకుమారి కన్వీనర్‌గా వ్యవహరిస్తుండగా ఈసిఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.పుష్పలత ఎస్పార్క్-2025 కో-ఆర్డినేటర్‌గా వ్యవహరిస్తున్నారు. ఈశిక్షణా కార్యక్రమంలో యుసిఇకె, అనుబంధ కళాశాలల నుండి 80మంది విద్యార్థులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ ప్రపంచంలో ప్రస్తుతం ఆదరణలో ఉన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్, ఐఓటి, డేటా సైన్స్, రోబోటిక్స్, త్రీడి ప్రింటింగ్, డ్రోన్ టెక్నాలజీ వంటి కోర్సులపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు. ప్రపంచ సాంకేతిక రంగంలో భారతదేశం ముందంజలో ఉందని, ప్రపంచస్థాయి కంపెనీలలో భారతీయ ఇంజనీర్‌లకు మంచి డిమాండ్ ఉందన్నారు. ఇటువంటి శిక్షణా కార్యక్రమం ద్వారా విద్యార్థులు అత్యంత ముఖ్యమైన రోబోటిక్స్ సాంకేతికతను నేర్చుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ఆచరణాత్మకమైన శిక్షణ ఇవ్వడం ద్వారా వారిలో నేర్చుకునే ఉత్సుకత మరింత పెంపొందుతుందన్నారు. విద్యార్థులకు ఇటువంటి శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నందుకు నిర్వాహకులను మరియు జీకర్స్ ఎంప్లాయిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులను అభినందించారు. అలాగే ప్రతీ సంవత్సరం మార్చి 14వ తేదీన జాతీయ 'పై' దే నిర్వహించుకుంటామన్నారు. 'పై' అనేది గణిత స్థిరాంకమని, ఇది ఒక వృత్తం యొక్క చుట్టుకొలత మరియు దాని వ్యాసం యొక్క నిష్పత్తిని సూచిస్తుందన్నారు. 'పై' యొక్క విలువ 3.14 అని, అందుకే ప్రతీ సంవత్సరం మార్చి 14న జరుపుకుంటామన్నారు. యుసిఇకె ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ ప్రొ.ఎన్.మోహన్‌రావు మాట్లాడుతూ ఈ శిక్షణా కార్యక్రమంలో భాగంగా జీకర్స్ ఎంప్లాయిమెంట్ ప్రైవేట్ లిమిటెడ్ వారు అందజేసిన రోబోటిక్ అప్లికేషన్‌ల కిట్‌లను విద్యార్థులకు ఉచితంగా అందజేయడం జరుగుతుందన్నారు. రీసోర్స్‌పర్సన్స్‌గా పాల్గొన్న కె.శనక్కియాన్, ఎస్.సెల్వకుమార్‌లు రోబోటిక్ అప్లికేషన్‌లను అభివృద్ధి చేయడం, ఎంబెడెడ్ బోర్డుల రూపకల్పన తదితర సాంకేతికత పద్ధతులను విద్యార్థులకు ప్రాక్టికల్ విధానంలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో యుసిఇకె అధ్యాపకులు, యుసిఇకె మరియు అనుబంధ కళాశాలల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పదో తరగతిలో మంచి మార్కులు సాధించాలి



రంపచోడవరం, మేజర్ న్యూస్ : పదో తరగతి పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు తో విద్యార్థులు ఉత్తీర్ణులు కావాలని రంపచోడవరం ఎంపీపీ బందం శ్రీదేవి విజ్ఞప్తి చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలంలోని ఎహెచ్ఎస్ (బాలికలు) ఇర్లపల్లి, ఎహెచ్ఎస్ బందపల్లి, ఎహెచ్ఎస్ (బాలికలు) కె.ఎర్రంపాలెం, ఎహెచ్ఎస్ (బాలికలు) నల్లగొండ పాఠశాలల్లో పదో తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థినీ విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ విషెస్ చెప్పి, పరీక్షలంటే భయాందోళనలకు గురికావద్దని, మానసిక ప్రశాంతతతో ఉండి పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు తెచ్చుకొని మీకు మీ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, పాఠశాలలకు తద్వారా మన రంపచోడవరం మండలానికి మంచిపేరు తీసుకురావాలని ఆశిస్తున్నానని రంపచోడవరం ఎంపీపీ బందం శ్రీదేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పరీక్షలు రాసే విద్యార్థులకు ఆమె సొంత నిధులతో స్టేషనరీ అందజేశారు. ఎంపీపీ బంధం శ్రీదేవి చేతులు మీదుగా విద్యార్థులకు హాల్ టికెట్స్ అందజేయడం జరిగింది. ఈకార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా చిట్టూరి అన్నవరం ఎన్నిక



కొవ్వూరు, మేజర్ న్యూస్ : కొవ్వూరు పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా చిట్టూరి అన్నవరంను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని కొవ్వూరు నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తలారి వెంకట్రావు అన్నారు. శుక్రవారం కొవ్వూరు పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కొవ్వూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కొవ్వూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ తలారి వెంకట్రావు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కొవ్వూరు మున్సిపల్ పరిధిలో పార్టీని మరింత బలోపేతం చేయడంలో భాగంగా నూతన కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. అందులో భాగంగానే కొవ్వూరు పట్టణ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా చిట్టూరి అన్నవరంను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కంటమణి రమేష్ బాబు, నియోజకవర్గం అధికారిక ప్రతినిధి గంధం సాయి, కౌన్సిలర్ బత్తి నాగరాజు, కొవ్వూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు అంకోలు లిల్లీ వెంకట పద్మ లీల, చీర అరుణ, చొప్పఅప్పలనాయుడు, దేవ గుప్తాపు లక్ష్మణరావు, గుబతాల సురేష్, తదితర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## వెంకన్న అన్నదాన భవన నిర్మాణానికి రూ.లక్ష విరాళం



ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి అన్నదాన భవన నిర్మాణానికి జొన్నాడకు చెందిన తాడి సత్యవంశీ రెడ్డి, శ్రావ్య దంపతులు రూ.1,11,116లు విరాళంగా అందించారు.

వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు, సిబ్బంది స్వామివారి చిత్రపటం అందించారు.

## డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పందించాలి

**– కలెక్టరేట్ వద్ద 8 అంశాల ఫ్లెక్సీతో సామాజికవేత్త రమణరాజు నిరసన**




కాకినాడ,మేజర్‌న్యూస్ : జిల్లా మంత్రి, డిప్యూటీ సిఎం, జనసేన అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రజాహిత వెతలపై స్పందించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు 8 అంశాల ఫ్లెక్సీతో గాంధేయ మార్గంగా నిరసన చేపట్టారు. కాకినాడలో 8 గ్రామాల విలీన సమస్యలు, జిల్లా కేంద్రానికి కార్పోరేషన్ ఎన్నికలు, ఆర్థిక సంఘం నిధులు, ముంపుకు గురవుతున్న కాకినాడ సామర్లకోట హైవే కెనాల్స్, ఉప్పుటేరు ప్రక్షాళన, అనారోగ్యకర కోనోకార్పస్ వృక్షాలు తొలగింపు, జిజిహెచ్ వికేంద్రీకరణ ప్రసూతి విభాగంలో బెడ్స్ పెంపు, ఉప్పాడ తీరంలో రక్షణగోడ, మడ అడవుల పెంపకం సంరక్షణ, సాల్ట్ భూముల్లో విమానాశ్రయం, జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాదికి అన్యాయం జరగకుండా ఎంపి సీట్ల పెంపు, పర్యటనల్లో వ్యక్తిగతం కాని వినతిపత్రాల స్వీకరణకు ప్రత్యేక ఏర్పాటు అంశాలను కోరారు. నిజాయితీగా ప్రశ్నించే ప్రజాస్వామ్య గొంతుకలకు జవాబులు ప్రకటించాలన్నారు. జిల్లాకు ఏకైక మంత్రిగా, డిప్యూటీ సిఎం గా ప్రజాహిత వినతిపత్రాలు స్వయంగా స్వీకరించే ప్రక్రియకు పవన్ పర్యటనల్లో తగిన సమయం కేటాయించకపోవడం వలన అధికారుల దయాదాక్షిణ్యాలపై ఆధారపడాల్సిన దుస్థితి వలన ప్రజాస్వామి కవాదుల్లో తీవ్ర అసంతృప్తి వుందని పేర్కొన్నారు.

## మరిడమ్మ అమ్మవార్కి బంగారు, వెండి పుష్పాలతో పుష్పార్చన



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం ఆలయ అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మీ ఆధ్వర్యంలో వేదపండితులు మరిడమ్మ అమ్మవారిని బంగారు పుష్పాలు, వెండి పుష్పాలతో ఆసాదులు, వేదపారాయణదారులు, పూజ, అర్చన కార్యక్రమం నిర్వహించారు.

అనంతరం పులిహోర ప్రసాద వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకర శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్, సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఏపి ఈఏపిసిఈటి-2025 దరఖాస్తుల స్వీకరణ





కాకినాడ,మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి నేతృత్వంలో జెఎన్‌టియుకె ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్,అగ్రికల్చర్&ఫార్మశీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపి ఈఏపిసిఈటి)- 2025 నోటిఫికేషన్‌ను ఈనెల 12వ తేదీ బుధవారం విడుదల చేసినట్లు ఏపి ఈఏపిసిఈటి ఛైర్మన్ మరియు జెఎన్‌టియుకె ఉపకులపతి ప్రొ.సిఎస్ఆర్‌కె.ప్రసాద్ తెలిపారు. ఏపి ఈఏపిసిఈటి-2025 దరఖాస్తులను ఈనెల 15వ తేదీ శనివారం నుండి స్వీకరిస్తున్నామని, ఏప్రియల్ 24వ తేదీ వరకు అపరాధ రుసుం లేకుండా ఈఏపి సెట్ పరీక్షలకు విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. మే 19వ తేదీ నుండి మే 27వ తేదీ వరకు ఆన్‌లైన్ విధానంలో పరీక్షలను నిర్వహిస్తామన్నారు.ఏపి ఈఏపి సెట్ పరీక్షలను ఎటువంటి అవరోధాలకు తావులేకుండా షెడ్యూల్ ప్రకారం నిర్వహించేందుకు తగిన చర్యలు చేపట్టడం జరుగుతుందని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రవ్యాప్తంగా 46 మరియు హైదరాబాద్‌లోని రెండు సెంటర్లు మొత్తం 48 టెస్ట్ సెంటర్లలో పరీక్షలను నిర్వహిస్తామన్నారు. https://cets.apsche.ap.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌విధానంలో విద్యార్థులు తమ దరఖాస్తులను పూరించాలన్నారు. మే 19వ తేదీ మరియు మే 20వ తేదీన అగ్రికల్చర్ మరియు ఫార్మశీ విభాగాలకు రోజుకు రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహిస్తామని, ఇంజనీరింగ్ విభాగానికి సంబంధించి మే 21వ తేదీ నుండి మే 27వ తేదీ వరకు పరీక్షలు నిర్వహిస్తామని ఏపి ఈఏపి సెట్ కన్వీనర్ ప్రొ. వి.వి.సుబ్బారావు తెలిపారు. మే 25వ తేదీన పరీక్ష ఉండదని, మే 24వ తేదీన ఒక సెషన్‌లో మాత్రమే పరీక్ష నిర్వహిస్తామన్నారు.

ఉదయం 9గంటల నుండి 12గంటల వరకు మరియు మధ్యాహ్నం 2.00గంటల నుండి 5.00గంటల వరకు రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహిస్తామన్నారు.ఏపి ఈఏపి సెట్ పరీక్షలకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఏప్రియల్ 24వ తేదీ వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.ఓపెన్ కేటగిరీ (ఓసి) విద్యార్థులు రూ.600, బిసి విద్యార్థులు రూ.550,ఎస్సీ&ఎస్టీ విద్యార్థులు రూ.500 చొప్పున ఆన్‌లైన్ గేట్‌వే ద్వారా దరఖాస్తు రుసుం చెల్లించాలన్నారు.రూ.1000అపరాధ రుసుంతో మే1వతేదీ వరకు, రూ.2000 అపరాధ రుసుంతో మే7వ తేదీ వరకు, రూ.4వేలు అపరాధ రుసుంతో మే12వ తేదీ వరకు,రూ.10వేలు అపరాధ రుసుంతో మే16వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చునన్నారు.విద్యార్థులు ఎవరైతే ఉర్దూమాధ్యమాన్ని ఎంచుకుంటారో వారికి కర్నూలు రీజనల్ సెంటర్‌లో మాత్రమే పరీక్షా కేంద్రాన్ని కేటాయించడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది ఏపి ఈఏపి సెట్ దరఖాస్తులో కొత్తగా అపార్ (ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) ఐడి ఆప్షన్ ఇవ్వడం జరిగిందని, ఇది ఐచ్ఛికం (ఆప్షనల్)అని,అపార్ ఐడిలేకపోయినా పరీక్షకు అనుమతిస్తామన్నారు. ఈఏపి సెట్ కౌన్సిలింగ్ సమయానికి తమ ఇంటర్మీడియట్ కళాశాలద్వారాఅపార్‌ఐడి పొందాల్సిఉంటుందన్నారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందేందుకు అర్హత ఉన్న విద్యార్థులు తమ దరఖాస్తులను పూరించేటపుడు లేటెస్ట్ ఆదాయ ధృవీకరణ పత్రం నెంబర్‌ను నమోదు చేయాలన్నారు.

అలాగే రిజర్వేషన్ పొందగోరు విద్యార్థులు కుల ధృవీకరణ పత్రం నెంబర్‌ను నమోదు చేయాల్సి ఉంటుందన్నారు.

విద్యార్థులు తప్పనిసరిగా తమకు సమీపంలోని ఐదు టెస్ట్ సెంటర్లను ఎంపిక చేసుకోవాల్సిఉంటుందన్నారు.ఎవరైతే టెస్ట్ సెంటర్స్‌ను ప్రాధాన్యతా క్రమంలో ముందుగా ఎంపిక చేసుకుంటారో వారికి మొదటి ప్రాధాన్యతా సెంటర్‌ను కేటాయించడం జరుగుతుందన్నారు. ఏపి ఈఏపి సెట్ పరీక్షలకు దరఖాస్తు చేసుకున్న విద్యార్థులకు ఈఏపిసెట్ పరీక్షలో 75శాతం వెయిటేజీ మరియు 10+2 పరీక్షల్లోని గ్రూప్ మార్కుల నుండి 25శాతం వెయిటేజీతో కలిపి ర్యాంకులు కేటాయించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు తమ దరఖాస్తులో ఏదైనా సమాచారాన్ని తప్పుగా పూరించినట్లయితే వారు ఈఏపి సెట్ హెల్ప్‌లైన్ సెంటర్‌ను సంప్రదిస్తే మే 6వ తేదీ నుండి మే 8వ తేదీ వరకు సవరించుకునేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. మే 12వ తేదీ నుండి విద్యార్థులు తమ హాల్‌టికెట్‌లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు. హాల్‌టికెట్స్ మరియు ర్యాంకు కార్డులను ఏపి ఈఏపి సెట్ వెబ్‌సైట్‌తోపాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా కూడా విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకోవచ్చునన్నారు. విద్యార్థులకు ఎటువంటి సందేహాలు ఉన్నా https://cets.apsche.ap.gov.in వెబ్‌సైట్ ద్వారాగాని, 0884-2359599, 0884-2342499 ఫోన్ నెంబర్లలోగాని, helpdeskapeapcet@apsche.org మెయిల్ ఐడి ద్వారా గాని సంప్రదించవచ్చునని కన్వీనర్ ప్రొ. వి.వి.సుబ్బారావు తెలిపారు.

# గ్రామాల్లో మంచి నీటి సమస్య పరిష్కరించాలి

## - ప్రజా చైతన్య యాత్రలో సిపిఎం డిమాండ్



**కాకినాడ రూరల్,మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యలను ప్రజల నుంచి తెలుసుకుని అవగాహన చేసుకోవడానికి, సమస్యల పరిష్కారానికి ప్రజా పోరాటాలు నిర్వహించడానికి రాష్ట్ర వ్యాప్తంగా సిపిఎం నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్రలో బాగంగా చీడిగలో జరిగినది. ప్రజల నుండీ అనేక సమస్యలు వెల్లువెత్తుతున్నాయని సీపీఎం నాయకులు పెద్దింశెట్టి రామకృష్ణ తెలిపారు. ముఖ్యంగా మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, పండురు చెరువు నీరు నేటికీ సమృద్ధిగా అందుబాటులోకి రాకపోవడం శోచనీయమన్నారు.

సిటీకి వెళ్లి తెచ్చుకోవడం, డబ్బులకు కనుగోలు చేసుకోవడం జరుగుతుందని చెప్పారు. తక్షణం ఇంటింటికీ కుళాయి సౌకర్యం కల్పించి నీటి అవసరం తీర్చాలని పార్టీ డిమాండ్ చేసింది. ప్రజలు పార్టీ బృందానికి తెలియజేసిన సమస్యల్లో దోమలు, కుక్కలు సమస్య కూడా తీవ్రంగా ఉన్నట్టు చెప్పారని రామకృష్ణ తెలియజేశారు. శానిటేషన్ మెరుగుపరిచి దోమలనివారణకు తగినచర్యలు తీసుకోవాలని, కుక్కల పెరుగుదల నివారణా చర్యలు తీసుకోవాలనికోరారు.ఫీజు రీయింబర్స్మెంట్ అమలు జరగక విద్యార్దులు, తల్లితండ్రులు ,రైతు సహాయం అందక వ్యవసాయదారులు ఇబ్బందులు పడుతున్నారనీ, డ్వాక్రా పేరుతో తీసుకుంటున్న రుణాలకు వడ్డీలు పెరిగిపోతున్నాయని, దొంగతనాలు కూడా పెరిగాయని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. గంజాయి పూర్తిగా నివారణ కాలేదని యువత దాని బారిన పడకుండా కౌన్సిలింగ్ కార్యక్రమం చేపట్టాలనీ కోరారు. గ్రామంలో రోజురోజుకి చెట్ల నరికివేత పెరిగిపోయిందని దీంతో అధిక ఉష్ణోగ్రతలు పెరిగిపోయి గ్రామం అగ్ని గుండంగా మండుతుందని పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.

తక్షణం గ్రామాధికారులు రంగంలోకి దిగి చెట్లు నరికివేత అరికట్టాలని విరివిగా మొక్కలు నాటాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై సంబందిత అధికారులను కలిసి వినతులు ఇస్తామని తెలియజేశారు. ఈ యాత్రలో పార్టీ నాయకులు జుత్తుగ శ్రీనివాసరావు, సిహెచ్.అజయ్ కుమార్, టి.రాజా, సూర్యం, అనంత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హెూళీపూర్ణిమ పూజలు



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** హెూలీ పూర్ణిమ సందర్భంగా స్థానిక గొడారిగుంట జర్నలిస్ట్ కాలనీలో వేంచేసి ఉన్న శ్రీ రమా సహిత సత్యదేవ మందిర ప్రాంగణంలో శుక్రవారం విశేషపూజలు, పుష్పాలంకరణ మరియు హెూమ కార్యక్రమాలు పురోహితులు యాతగిరి మద్వేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది, మద్వేష్ మాట్లాడుతూ హెూలీ పూర్ణిమ మరియు లక్ష్మీదేవి జననంగా కూడా ఈ రోజునే ప్రస్తావిస్తారని అంతటి మహిమ కలిగిన ఈరోజు లక్ష్మీదేవికి ప్రత్యేక కుంకుమ పూజా కార్యక్రమాన్ని చేయడం జరిగిందన్నారు. ఉత్తరాది మఠాదిపతులు సత్యాత్మతీర్థ స్వామీజీ ఆశీస్సులతో భక్తులందరి గోత్రనామాలతో సత్యన్నారాయణపూజతో పాటు ఈ విశేషపూజలు జరిగాయి అన్నారు. ఈరోజు సందర్భంగా నిర్వహించే ప్రత్యేక హెూమ కార్యక్రమంలో హెూలీని సమర్పించడం జరిగిందన్నారు. ముందురోజు రాత్రి కామ దహన కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. పాల్గొన్న భక్తులందరికీ మంత్రాక్షితలు, హెూలిగ, సత్యన్నారాయణ మరియు కుంకుమను ప్రసాదంగా అందించమన్నారు. కార్యక్రమంలో తుంగమణి, పరుశురామ్, రామామణి, రఘువోత్తమతో పాటు పలువురు పాల్గొన్నారు.


# 17వ తేదీన మెగా జాబ్ మేళా

## - వికాస పిడి లచ్చారావ్ వెల్లడి



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** వికాస ఆధ్వర్యంలో ఈనెల 17వ తేదీ సోమవారం ఉదయం మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వికాస పిడి లచ్చారావ్ తెలియజేశారు. స్థానిక కలెక్టరేట్ కార్యాలయంలో వికాస ఆఫీస్ నందు మెగా జాబ్ మేళాలో హాల్మార్క్ గ్లోబల్ టెక్నాలజీస్ లి.కంపెనీలో జూనియర్ అకౌంటెంట్, అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు బి.కామ్, ఎం. కామ్, ఎం.బిఎ, (సి.ఎ ఇంటర్) ఉత్తీర్ణులైన (ఫ్రెషర్స్ మరియు ఎక్స్ పీరియన్స్ వారు, టాలీ, అకౌంటింగ్ సాఫ్ట్వేర్ కోర్సుల్లో అవగాహన ఉన్న పురుష అభ్యర్థులు అర్హులు, మెనెన్డ్ ఫార్మా లిమిటెడ్లో మెడికల్ రిప్రెజంటేటివ్, నిట్ హెచ్.డి.ఎఫ్.సి బ్యాంక్లో అసిస్టెంట్ మేనేజర్, ఇండో ఎం.ఐ.ఎం, హెూండాయ్ మోబీస్, పానాసోనిక్ కంపెనీల్లో టెక్నిషియన్ ఉద్యోగాలకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు. అలాగే డి.యు.జి.కె.వై స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగం కల్పించనున్నారు.పై ఉద్యోగాలకు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐ.టి.ఐ. డిప్లొమో, డిగ్రీ & బి.టెక్ ఉత్తీర్ణులైన 35 సం.లోపు అభ్యర్థులు అర్హులు. వీరికి నెలకు రూ.13,000/- నుండి రూ.35,000/- వరకు జీతం + ఇన్సెంటివ్స్, భోజనం, వసతి & రవాణా సౌకర్యం ఆయా ఉద్యోగాలను బట్టి ఉంటుంది. ఆసక్తి గల అభ్యర్థులందరూ ఈ నెల 17వ తేదీ సోమవారం "వికాస కార్యాలయం, కలెక్టరేట్, కాకినాడ" వద్ద ఉదయం 9 గంటలకు సర్టిఫికెట్స్ జెరాక్స్‌లతో హాజరుకావలెను. మరిన్ని వివరాలకు 7799376333, www.vikasajobs.com సంప్రదించవలెనని తెలియజేశారు. ఎవరిని నమ్మి ఎటువంటి డబ్బులు ఇవ్వవద్దని, ఉచితంగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని ఎవరిని నమ్మి మోసపోవద్దని తెలియజేశారు.

# శ్రీ సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.1,01,116లు విరాళం



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి మిర్యాలగూడ వాస్తవ్యులు జంపల వెంకటరమణ రూ.1,01,116లు విరాళంగా దేవస్థానంవారికి అందజేశారు. దీనిపై వచ్చే వడ్డీతో ప్రతి సంవత్సరం మార్చి 14వ తారీఖున అన్నదానం జరిపించాలని దాత కోరారు. దాతను దేవస్థానం అధికారులు అభినందించారు.

# కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్‌కు ప్రకటించిన ప్యాకేజీ నుంచి కార్మికులకు జీతాలు చెల్లించాలి

**– విశాఖ స్టీల్ ప్లాంట్‌కు సొంత గనులు కేటాయించాలి**

**– విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలి**

**– స్టీల్ ప్లాంట్ కార్మికుల అక్రమ తొలగింపులు ఆపాలి**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** విశాఖ స్టీల్ ప్లాంట్ సమస్యపై కేంద్ర కార్మిక సంఘాలు ఇచ్చిన రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా కాకినాడ జిల్లాలో మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద కేంద్ర కార్మిక సంఘాలు సిఐటియు, ఐఎన్‌టియుసి,ఐఎఫ్టియు, ఏఐసీసీటియు ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వ శేషబాబ్జి, ఐఎన్‌టియుసి నాయకులు తాళ్లూరి రాజు, ఐఎఫ్టియు నాయకులు దుర్గారావు, ఏఐసీసీ టియు నాయకులు గొడుగు సత్యనారాయణలు మాట్లాడుతూ విశాఖస్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ నిలుపుదల చేశామని కేంద్ర ప్రభుత్వం పైకి ప్రకటనలు ఇచ్చిన దొడ్డి దారిన ప్రైవేటీకరణ పనులను వేగవంతం చేసిందని ఇది చాలా దారుణమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌కి ప్యాకేజీ ప్రకటించిందని ఆప్రకటించిన ప్యాకేజీ నుంచి అప్పులు తీర్చడానికి సొమ్మును ఉపయోగిస్తుందని కార్మికుల జీతాలు చెల్లించడానికి ఈ సొమ్మును ఉపయోగించాలని అన్నారు. ఏళ్ల తరబడి విశాఖ స్టీల్ ప్లాంట్ కి సొంత పనులు కేటాయించాలని కార్మికులు ప్రజా సంఘాలు మేధావులు అడుగుతున్నాగాని కేంద్ర ప్రభుత్వం విశాఖ స్టీల్‌కు సొంత గనులు కేటాయించకుండా కాలయాపన చేస్తుందని, సొంత గనుల కేటాయించి ఉంటే విశాఖ స్టీల్ ప్లాంట్ మరింత లాభాలతో ముందుకు వెళుతుందని తెలియజేశారు.

విశాఖ స్టీల్ ప్లాంట్‌లో పనిచేస్తున్న కార్మికులను ఈ మధ్యకాలంలో 900 మందిని నిలుపుదల చేసినట్టు వార్తలు వస్తున్నావని తక్షణమే నిలుపుదల చేసిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని కోరారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని సంవత్సరాల తరబడి కార్మికుల పోరాడుతున్న ఈ పోరాటాన్ని పట్టించుకోకుండా కేంద్ర ప్రభుత్వం చాలా మొండిగా వ్యవహరిస్తుందని, ఇది తగదని అన్నారు. రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో నోరు మెదపాలని సొంత గనులు కేటాయింపు విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి గనులు కేటాయించే విధంగా కృషి చేయాలన్నారు. అవసరమైతే కార్మిక సంఘాలను, అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని ఒక ఉమ్మడి కార్యాచరణతో కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలని దానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని అన్నారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అను నినాదంతో ఎందరో ప్రాణ త్యాగాల వల్ల వచ్చిన నవరత్న హోదా కలిగిన ఈ విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో కార్మిక సంఘాలు వెనక్కి తగ్గేది లేదని, ప్రైవేటీకరణ ఆపే వరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజకుమార్,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చంద్రమళ్ళ పద్మ, సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలకా వెంకటరమణ, కో–కన్వీనర్ పలివెల వీరబాబు,జిల్లా కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, ఐఎఫ్టియు నాయకులు నరసింహ, ఎస్.సత్తిబాబు, ఆర్.రాఘవ, ఐఎన్టీయూసీ నాయకులు, వి.వి.రమణ, పి.సాయి, కే.రాజబాబు,ఏఐసిసిటీయు నాయకులు నరసరాజు,మెస్ యూనియన్ నాయకులు వీరబాబు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ కోర్టులను బహిష్కరిస్తూ తీర్మానం



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలో రెవెన్యూ కోర్టులను నిరవధికంగా బహిష్కరిస్తూ రంపచోడవరం బార్ అసోసియేషన్ పరిధిలో న్యాయవాదులు శుక్రవారం తీర్మానించారు. రంపచోడవరంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు శుక్రవారం ఈమేరకు ఒక సమావేశాన్ని నిర్వహించారు. ప్రభుత్వ ఏజెంట్ అనుమతి తీసుకుంటే గాని రెవెన్యూ కోర్టులో న్యాయవాదులు ప్రాక్టీస్ చేయడం కుదరదని రంపచోడవరం సబ్ కలెక్టర్ నోటీసులు జారీ చేయడాన్ని ఖండిస్తున్నామని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.ఆర్.ఆర్.భగవాన్, ప్రధాన కార్యదర్శి డి.లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఏజెన్సీ డివిజనల్ అధికారి హోదాలో రంపచోడవరం సబ్ కలెక్టర్ ఈనెల 7వ తేదీన ఏజెన్సీ కోర్టులో ప్రాక్టీస్ చేసిన న్యాయవాదులు కచ్చితంగా ఏజెంట్ టు గవర్నమెంట్ (ప్రభుత్వ ఏజెంట్) నుండి కచ్చితంగా అనుమతి తీసుకుని వస్తే కానీ ఏజెన్సీ రెవెన్యూ కోర్టులో ప్రాక్టీస్ చేయడానికి అర్హులు కారని ఇచ్చిన నోటీసును వ్యతిరేకిస్తూ రంపచోడవరం బార్ అసోసియేషన్ పరిధిలోని న్యాయవాదులు అత్యవసరంగా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ ఇచ్చిన నోటీసుపై చర్చించారు. ఈ నిర్ణయాన్ని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భగవాన్ ఇతర సభ్యులు ఖండించారు. సబ్ కలెక్టర్ ఇచ్చిన నోటీసు రద్దు చేయాలని, అప్పటి వరకు ఏజెన్సీ డివిజన్ పరిధిలోని రెవెన్యూ కోర్టులను బహిష్కరిస్తూ బార్ అసోసియేషన్ నిర్ణయం తీసుకుందని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భగవాన్ తెలిపారు. ఈ విషయంపై రాష్ట్ర బార్ కౌన్సిల్‌తో పాటు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏజెంట్ టు గవర్నమెంట్‌కు ఫిర్యాదు చేస్తామన్నారు.

# అన్నదానానికి స్టీలు ట్రై బహుకరణ



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానంకు పెద్దాపురం పట్టణానికి చెందిన బూడిద వాసు (కంచి కామాక్షి సప్లయర్స్) అన్నదానం నిమిత్తం స్టీలు ట్రై అందజేసినట్లు దేవస్థాన అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకటరమణ, గౌరి, వరహాలు, లోవ, శివ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి సన్నిధిలో ఆర్డీఓ శ్రీరమణి పూజలు



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసి యున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని శుక్రవారం పెద్దాపురం ఆర్డీఓ కె.శ్రీరమణి శ్రీ శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్బంగా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ పర్యవేక్షణలో వేదపండితులు అమ్మవారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్ కుమార్, సిబ్బంది వెంకటరమణ, వరహాలు, లోవ, శివ తదితరులు ఉన్నారు.

# మృతుని కుటుంబాన్ని ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యం ఆదుకోవాలి

**– ముగ్గురు పిల్లలకు రూ.10లక్షల వంతున డిపాజిట్ చేయాలి**

**– పౌర సంక్షేమ సంఘం**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** ట్రాన్స్‌పోర్ట్ పార్శిల్ ఉల్లిపాయల బాంబుల ప్రేలుడులో 50శాతం కాలిపోయి ఐసియు లో 10 రోజులు నరక యాతన చెంది దుర్మరణం చెందిన కాకినాడ నూకాలమ్మ మాన్యం నివాసి కూలీ గజ్జిల మద్దిలేటి అంశం అత్యంత విచారకరమని పౌర సంక్షేమ సంఘం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. పది రోజుల వ్యవధిలో మృతునికి ప్రమాదం, ఐసియూ లో చికిత్స, మరణం సంభవించడం, అంత్యక్రియలు పూర్తయినప్పటికీ ప్రమాదానికి ప్రధాన హేతువుగా కారణమైన ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యం మృతుని ముగ్గురు పిల్లలకు బ్యాంక్ డిపాజిట్ కల్పించకపోవడం దారుణంగా వుందన్నారు. మృతుని పిల్లలుగా వున్న మహేష్, మధుమోహన్, మమత ముగ్గురికీ రూ.10లక్షల వంతున రూ.30 లక్షలు డిపాజిట్ చేసి అనాధలుగా మారిన అతని కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అధికార పలుకుబడితో బాధిత కుటుంబ పిల్లలకు ఇప్పటి వరకు ఆర్థిక సహాయంగా డిపాజిట్ చేయకపోవడం మంచి పరిణామం కాదన్నారు. సాక్షాత్తూ జిల్లా ఎస్‌పి ప్రమాద స్థలాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి ప్రేలుడు వస్తువులు ట్రాన్స్‌పోర్ట్ చేయడమే ప్రమాదానికి కారణంగా గుర్తించినందున శిక్షార్హమైన క్రిమినల్ కేసుల ద్వారా న్యాయస్థానం తీర్పు తప్పదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లా అధికార యంత్రాంగం మానవతా దృక్పథంతో స్పందించి బాధితుని భార్య చిన్నికి ప్రభుత్వ స్థల పట్టా, కాంట్రాక్ట్ బేస్ పద్ధతిలో ఉపాధి ఉద్యోగం, కుటుంబానికి ప్రభుత్వ పథకాల్లో విద్య, వైద్యం, బ్యాంకు రుణం, వితంతు ఫించన్ మున్నగు వాటికి ప్రాధాన్యత ఇచ్చి మంజూరు కల్పించాలని పౌర సంఘం కన్వీనర్, సామాజికవేత్త దూసర్లపూడి రమణరాజు జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఇటువంటి కేసును కోర్టులు సుమోటోగా స్వీకరించి కారకులను శిక్షించాలన్నారు. రహదారి మార్గంలో గాని గోడౌన్‌లో గాని ఆయిల్ ట్యాంకర్ల వద్ద గాని స్పీడ్ బ్రేకర్స్ కుదుపులో ప్రేలుడు సంభవించి వుంటే వూహించని పరిణామాలు ఏర్పడేవన్నారు. ట్రాన్స్‌పోర్ట్‌లో ప్రేలుడు వస్తువులు సరఫరా లేకుండా నియంత్రణ చేసేందుకు కఠిన చర్యలు కొనసాగించాల్సిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించాలని, ఇందుకు తగిన తీరుగా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలన్నారు. లేకుంటే ఇటువంటి దుస్సంఘటనలకు కారణం అవుతాయన్నారు.

# నేటి నుండి ఒంటిపూట బడులు

**- ఎంఇఓ వి.ఆర్.కె.చౌదరి**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెద్దాపురం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఈ నెల 15 నుండి ఒంటిపూట పూటలు నిర్వహించబడునని మండల విద్యాశాఖాధి కారి–2 వి.ఆర్.కె. చౌదరి తెలిపారు. ఆయన తెలుపుతూ అన్ని ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ హైస్కూల్స్ ఒక పూట మాత్రమే పనిచేయవలసి ఉంటుందని, ఉదయం 8 గంటలకు పాఠశాలలు ప్రారంభమవుతాయని, మధ్యాహ్నం 12.30 వరకు పాఠశాలలు కొనసాగుతాయని ఆయన తెలిపారు. వేసవి ఉక్కపోత, వేడి గాలులకు విద్యార్థులు ఇబ్బంది పడకుండా వారి సంరక్షణ కోసం, విద్యార్థులు ఆరోగ్యం పట్ల వారి తల్లితండ్రులు జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు.

# చిరంజీవికి అంతర్జాతీయ అవార్డు





– బ్రిటన్ పార్లమెంట్లో జీవిత సాఫల్య పురస్కారంతో సత్కారం

– ఈ నెల 19న చిరుకు అవార్డును అందజేయనున్నట్లు ప్రకటన

**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** బ్రిటన్ ప్రభుత్వం ఆయనకు జీవిత సాఫల్య పురస్కారం ప్రకటించింది. నాలుగు దశాబ్దాలకు పైగా సినీ రంగానికి, సమాజానికి చేసిన సేవలకుగానూ చిరంజీవి అందిస్తున్న సేవలకు గుర్తింపుగా ఈ అవార్డు అందించనున్నట్లు తెలిపింది. మార్చి 19న యూకే పార్లమెంటు (హౌస్ ఆఫ్ కామన్స్)లో ఈ అవార్డును చిరుకు అందజేయనున్నట్లు పేర్కొంది. సినీ రంగంలో మెగా స్టార్ చిరంజీవి అందిస్తున్న సేవలకు గాను ఈ అవార్డు టాలీవుడ్ అగ్ర కథానాయకుడు మెగాస్టార్ చిరంజీవికి దక్కడం యావత్ చిరంజివి ఫ్యాన్స్ సంతోషనికి అవదాలు లేకుండా ఉందని అసోసియేషన్ అధ్యక్షులు రాచకొండ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిరంజీవి చేసిన విస్తృత సేవలకు ప్రతిఫలంగా ఈ అవార్డు వచ్చింది అని, సమాజం పట్ల అయనకు మరింత బాధ్యత పెంచింది అని తెలిపారు. యూకేకి చెందిన అధికార లేబర్ పార్టీ పార్లమెంట్ మెంబర్ నవేందు మిశ్రా చిరంజీవిని మార్చి 19న సన్మానించనున్నారు. సోజన్ జోసెఫ్, బాబ్ బ్లాక్ మన్ సహా ఇతర పార్లమెంట్ సభ్యులు ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు.

**అదే వేదికపై బ్రిడ్జ్ ఇండియా సంస్థ...**

సినిమా, ప్రజాసేవ, దాతృత్వానికి చిరంజీవి చేసిన కృషిని గుర్తించి కల్చరల్ లీడర్షిప్ ద్వారా ప్రజాసేవలో ఎక్సలెన్స్ కోసం 'జీవిత సాఫల్య పురస్కారం' ప్రదానం చేయనున్నారు. ఇక బ్రిడ్జ్ ఇండియా అనేది యూకేలో ఒక ప్రముఖ సంస్థ.ఇదిపబ్లిక్ పాలసీని రూపొందించ్డానికి పనిచేస్తుంది. అలాగే వివిధ రంగాల్లోని వ్యక్తులు సాధించిన విజయాలు, వారు తమ చుట్టూ ఉన్న సమాజంపై చూపించిన ప్రభావం మరింత విస్తృతం కావాలనే ఉద్దేశంతో వారిని సత్కరిస్తుంది. కాగా, బ్రిడ్జ్ ఇండియా సంస్థ జీవిత సాఫల్య పురస్కారాన్ని తొలిసారిగా అందజేస్తోంది. దాన్ని చిరంజీవి అందుకోనుండటం విశేషం. ఇది ఆయన కీర్తి కీరటంలో మరో కలికితురాయిగా నిలుస్తుంది వారు పేర్కొన్నారు. ఈయనకు మెగా కుటుంబంతో ఉన్న అనుబంధంను మీడియాకు వెల్లడించారు.

## పుణ్యక్షేత్రాలకు బైక్ యాత్ర చేస్తున్న స్వామీజీకి సత్కారం చేసి భోజనం, వసతి ఏర్పాటు చేసిన భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి



**జగ్గంపేట,మేజర్‌న్యూస్ :** ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసికి చెందిన అంకుష్ రామనాథ్ స్వామీజీ వారణాసి నుంచి బైక్ యాత్రలో బయలుదేరి వారణాసి కాశీ విశ్వనాథ్ దర్శనం చేసుకుని కలకత్తా లో ఉన్న కాళీమాత గుడి దర్శనం చేసుకుని అటు నుంచి పూరి దర్శనం చేసుకుని ఆంధ్రఅరసవిల్లి సూర్యనారాయణ స్వామి దర్శనం చేసుకుని సింహాచలం అప్పన్న దర్శనం అనంతరం అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామి వారిని దర్శనం చేసుకుని జగ్గంపేట మీదగా వెళుతున్న ఆయనకు భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి వారిని ఘనంగా సత్కరించి మోహన్ కృష్ణా రెసిడెన్సి లో రాత్రి ఆయనకి నిద్రించేందుకు వసతి ఏర్పాటు చేశారు. అనంతరం రాత్రి భోజనం ఏర్పాటు చేయడమే కాకుండా శుక్రవారం రోజంతా ఇక్కడే విశ్రాంతి తీసుకుని ఆయనకి ఉదయం టిఫిన్ మధ్యాహ్నం భోజనం రాత్రి పడుకోవడానికి వసతి ఏర్పాటుచేశారు. ఆయనకి ప్రయాణంలో ఆరోగ్య సమస్య రావడంతో వారిని డాక్టర్ కి చూపించి శనివారం ఉదయం మళ్లీ వారి ప్రయాణం కొనసాగే ఏర్పాటు చేయడం జరుగుతుంది అని నాగేంద్ర చౌదరి తెలియజేశారు. శనివారం జగ్గంపేట నుండి బయలుదేరి విజయవాడ దుర్గమ్మ దర్శనం చేసుకుని తిరుపతి బాలాజీ దర్శనం చేసుకుని తమిళనాడు కేరళ కర్ణాటక మహారాష్ట్రలో ఉన్న పుణ్యక్షేత్రాలు దర్శనానికి వెళ్తున్నారని నాగేంద్ర చౌదరి తెలియజేశారు.

## జనసేన జయకేతనం సభకు భారీగా తరలివెల్లిన పెరవలి మండల జనసైనికులు



– అన్ని వాహనాలు, ర్యాలీలు చిత్రాడ వైపే

**పెరవలి,మేజర్‌న్యూస్ :** పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడ వద్ద జరుగుతున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ కు మార్చి 14వ తేదీ శుక్రవారం రాష్ట్ర మంత్రి వర్యులు కందుల దుర్గేష్ ఆధ్వర్యంలో 15 బస్సులు, 30కార్లులో పెరవలి మండలం జనసైనికులు భారీగా తరలి వెళ్లారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన జనసైనికులు వాహనాలు 16వ నెంబర్ జాతీయ రహదారి సెంటర్ పెరవలి సెంటర్‌లో అభయ ఆంజనేయ స్వామి గుడి వద్ద కొబ్బరికాయలు కొట్టి, బాబా సాహెబ్ అంబేద్కర్ కు ఘనంగా నివాళిలు అర్పించి చిత్రాడ లో జరుగుతున్న జనసేన 12వ ఆవిర్భావ సభకు బయలుదేరారు. పెరవలి మండల జనసేన పార్టీ అధ్యక్షులు పర్యవేక్షణ లో జనసైనికులు ఉత్సాహంగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా పెరవలి మండల జనసేన పార్టీ అధ్యక్షులు పిప్పర రవి మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్ పిలుపు మేరకు, రాష్ట్ర పర్యాటక మంత్రి వర్యులు కందుల దుర్గేష్ నాయకత్వం లో పెరవలి మండలం నుండి 18 గ్రామాలలో నాయకులు, వీర మహిళలు, కార్యకర్తలు, ప్రజలు స్వచ్ఛందంగా తరలివెళ్ళారు అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి తులా చినబాబు, పాల వీరాస్వామి, రేలంగి రాజేష్, చిట్టిడి త్రిమూర్తులు, సంగీత నాగు, నందిప శ్రీనివాస చక్రవర్తి, అనుకుల శ్రీను, సత్తిబాబు, మూర్తి, చెంగలరవు, కోలా సీతయ్య, ఆకుల సుబ్బారాయుడు, హరిదాసుసుబ్బారావు,రంకిరెడ్డి ప్రసాద్, నల్లకుల నాగన్న, దాసం మాణిక్యం కనికినీడి ప్రసాద్, కొత్తపల్లి సత్యనారాయణ, మారిశెట్టి దుర్గారావు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రాజవొమ్మంగి వ్యక్తి దుర్మరణం



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** విశాఖ జిల్లా కూర్మన్నపాలెం వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోనిజడ్డంగి పంచాయతీ కొత్తవీది గ్రామానికి చెందిన దోనాద్రిరాంబాబు (44) దుర్మణం చెందాడు. ఉపాధి కోసం స్నేహితుడి తో కలిసి మోటార్ బైక్ పై వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో రాంబాబు అక్కడికి అక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు కలరు. రాంబాబుఉపాధి కోసం విశాఖ వెళ్లి జీవనం సాగిస్తున్నాడు. ఆయన మృతిపట్ల,కుటుంబ సభ్యులు,బంధువులు, గ్రామస్తులు,తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. టిడిపి పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు, పార్టీశ్రేణులు రాంబాబు ఆత్మకు శాంతి చేకూరాలనిఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్త పరిచారు.

# రెవిన్యూ అధికారుల ఖాళీలను భర్తీ చేయాలి



– రెవెన్యూ ఉద్యోగులు


**అనపర్తి, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలోని, రెవిన్యూ ఉద్యోగుల కొరత ఎక్కువగా ఉందని, ఖాళీగా ఉన్న చోటా రెవెన్యూ ఉద్యోగులను భర్తీ చేయాలని రెవిన్యూ ఉద్యోగులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. అనపర్తి నాలుగవ సచివాలయం వద్ద గల రజక కళ్యాణ మండపం నందు అనపర్తి బిక్కవోలు మరియు రంగంపేట మండలాల గ్రామ రెవెన్యూ అధికారులు సమావేశము శుక్రవారం నిర్వహించారు. సదరు సమావేశమునకు ఏపీ రాష్ట్ర గ్రామ రెవెన్యూ అధికారుల సంఘం ఈసీ నెంబర్ మంగి అప్పలనాయుడు ,రాజమండ్రి డివిజన్ అధ్యక్షులు ఏ శ్రీనివాస్ రావు ,జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ రాజా మరియు మూడు మండలాల అధ్యక్ష కార్యదర్శులు ,గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు. సమావేశంలో సచివాలయాలు రేష్నలైజేషన్ విషయమై చర్చించి సచివాలయమునకు ఒక విఆర్ఓ చొప్పున కొనసాగించాలని రెండేసి సచివాలయాలకు ఒక విఆర్ఓ పెట్టడం వలన వ్యవస్థ కుంటుపడుతుందని ప్రతి సచివాలయంలోనూ ఒకే విధమైన విధానం కొనసాగించాలని గ్రామ రెవెన్యూ అధికారులకు ప్రమోషన్ కల్పించాలని గ్రేడ్ వన్ వీఆర్వోలకు సీనియర్ అసిస్టెంట్, గ్రేడ్ 2 గ్రామ రెవెన్యూ అధికారులకు జూనియర్ అసిస్టెంట్ ప్రమోషన్ కల్పించాలని గ్రామ రెవెన్యూ అధికారులకు రెవెన్యూ పనులు తప్ప మరి ఏ ఇతర శాఖల పనులు చెప్పరాదని గ్రామ రెవెన్యూ అధికారులకు రీ సర్వే పనులు వాటర్ టాక్స్ కలెక్షన్ మీసేవ గ్రామ సచివాలయం లాగిన్సు జనన మరణ ధ్రువపత్రములు మరియు ఎఫ్ఎంసీలు పొజిషన్ సర్టిఫికెట్స్ హౌసింగ్ క్రాఫ్ట్ బుకింగ్ మొదలగు పనులు ఉన్నందున ఇతర శాఖ పనులు లో నియమించవద్దని ప్రభుత్వానికి పంపుటకు తీర్మానించడం జరిగిందని అన్నారు.

# ఘనంగా సంకల్ప రంగోళి

– సంకల్పం ద్వారా చిన్నారులకు న్యూట్రిషన్ ఫుడ్ కిట్స్ పంపిణీ








**అన్నవరం, మేజర్‌న్యూస్ :** కత్తిపూడి రిఫరల్ ఆసుపత్రి ప్రాంగణంలో రంగోళీ సందర్భంగా చుట్టుప్రక్కల 11 మండలాలు నుండి విచ్చేసిన 130 మంది హెచ్ఐవి సోకిన నిరుపేద చిన్నారులకు సంకల్పం స్వచ్ఛంద సంస్థ న్యూట్రిషన్ ఫుడ్ కిట్స్ పంపిణీ చేసింది. ఎప్పటిలాగే, వారితో ఆడుతూ పాడుతూ.. మరిచిపోలేని అనుభూతులు పంచే అందమైన రోజుగా ఈ హెూలీ రోజున మనోధైర్యం పంచే దిశగా సంకల్పం రంగోళీ వేడుక నిర్వహించారు. మరణిస్తామని తెల్సి కూడా ఆశగా జీవిస్తున్న 130 మందికిపైగా (హెచ్.ఐ.వి) అభాగ్యుల మనసుని గెలవడానికి..ఆత్మీయత పంచడానికి చిరునవ్వులు పూయించడానికి.. రంగుల హెూలీ నాడు.. వారి ముఖంలో సప్తవర్ణాల సంతోషపు హరివిల్లును పూయించేందుకు.. సంకల్పం సంస్థ ముందుకు వచ్చింది. ఈ రంగుల పండుగ హెూలీ నాడు సంకల్పం వేసే ఒక్క అడుగు వారి జీవితాల్లో నిజమైన రంగుల వెలుగులను పంచింది. రంగోళీ రోజున, వారిని కలిసి మనసారా పలకరించి, ఆటలు ఆడించి, ధైర్యాన్ని పంచి మానవత్వాన్ని బ్రతుకుందని నిరూపించారు. వారికి ఆరోజంతా ఆద్యంతం ఆనందంతో పాటు.. వారికి కావాల్సిన న్యూట్రిషన్ ఫుడ్ కిట్ అందించి, రుచికరమైన భోజనం పెట్టి పంపించారు.

# పండిత శర్మకి స్వర్ణ కంకణంతో సత్కారం



**అనపర్తి,మేజర్‌న్యూస్ :** సనాతన ధర్మ పరిరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు వేద పండితులు దైవజ్ఞ రెడ్డి సురేష్ శర్మకి అర్తమూరుకి చెందిన కర్రి వీర వెంకట సత్యనారాయణ రెడ్డి (వీర), వీర కాత్యాయని దంపతులఆధ్వర్యంలోస్వర్ణకంకణంతోసత్కారం ఘనంగా నిర్వహించారు. గత ఐదు రోజుల నుంచి నిర్వహిస్తున్న శ్రీ సహస్ర పూర్ణ చంద్ర దర్శన మహోత్సవం కార్యక్రమం భక్తిశ్రద్ధలతో నియమ నిష్టలతో శాస్త్రయంగా నిర్వహించిన యజ్ఞ బ్రహ్మ రెడ్డి, వేద పండితులు సురేష్ శర్మ ని యజ్ఞకర్తలు కర్రి వీరవెంకటసత్యనారాయణ రెడ్డి( వీర), వీర కాత్యాయని దంపతులు ఆధ్వర్యంలో శుక్రవారం నాడు హైదరాబాదుకు చెందిన హంపిస్ బౌల్డర్స్ హంపిస్ విష్కర్స్ హంపిస్ ఫెదర్స్ రిసార్ట్స్ అధినేత దాట్ల వెంకటపతి రాజు,నీలవేణిదంపతులు, ఎలక్ట్రానిక్స్ ఇండస్ట్రీ దిగ్విజం డైరెక్టర్ జీవీకే ఏమరి ప్రెసిడెంట్, జీవీకే ఏమరి ఆపరేషన్స్ (యూపీ)కలిదిండి కృష్ణంరాజు,విజయలక్ష్మి దంపతులు, వసుధ ఫార్మా కెమ్ లిమిటెడ్ (వీపీసీల్) అధినేతవిఆర్ఆర్‌విఫ్యామిలీ వసుధ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సమాజసంక్షేమ సేవాకార్యక్రమాల నిర్వాహకులు మంతెన వెంకట రామరాజు, వరలక్ష్మి దంపతులు చే రెడ్డి సురేష్ శర్మ కి సువర్ణ కంకణం చేతికి ధరింపచేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సురేష్ శర్మ మాట్లాడుతూ మా తల్లిదండ్రుల పుణ్యఫలం, దేవుని కటాక్షం తోనే ఈ మహోత్తరమైన సత్కార కార్యక్రమం నాకు జరిగిందని, అందరికీ కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సురేష్ శర్మ అన్నారు. ఈ కంకణ ధారణ వల్ల నాపై మరింత బాధ్యత పెరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ.పీ పౌల్ట్రీ ఫెడ రేషన్ ప్రధాన కార్యదర్శి పడాల సుబ్బారెడ్డి ఎక్స్ సర్పంచ్ నల్లమిల్లి వీర్రెడ్డి చిర్ల రామన్న కాపు కర్రి వికాస్ రెడ్డి గాయత్రి దంపతులు, జయ మహిళా పారిశ్రామికవేత్త డాక్టర్ ఉష సుజాత, తణుకు పూనా ముంబై జున్నూరు హైదరాబాద్ వంటి ప్రాంతాల నుంచి వచ్చిన బంధుమిత్రులు పాల్గొని సురేష్ శర్మ ని పూలమాలతో సత్కరించారు.

## ప్రతీ గ్రామంలో ఇంటింటికే త్రాగు నీరు అందించేందుకు కృషి

**- త్రాగునీటి సమస్య లేకుండా చర్యలు**

**- రూ.1.80 కోట్లతో వాటర్ ట్యాంక్ లకు శంకుస్థాపన**



**కొత్తపేట, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలో ప్రతీ గ్రామంలో ఇంటింటికే త్రాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్నానని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. జల్ జీవన్ మిషన్ ద్వారా కొత్తపేట పరిధిలో పనసలదొడ్డి,పెదగూళ్లపాలెం, మందపల్లి ప్రాంతాల్లో సుమారు 1.80 కోట్ల రూపాయలతో ఓ.హెచ్.ఎస్.ఆర్ వాటర్ ట్యాంకులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో త్రాగునీటి సమస్య లేకుండా పూర్తి స్థాయిలో చర్యలు తీసుకుంటానని తెలిపారు. అదే విధంగా ప్రతీ గ్రామంలో తాగునీటి సమస్యలకు పరిష్కారం చేస్తానని ఎమ్మెల్యే సత్యానందరావు అన్నారు.

-మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన ..మండల పరిధిలోని మందపల్లి గ్రామంలో వేంచేసిన (శనేశ్వర) స్వామి వారి దేవస్థానాని వచ్చే భక్తుల సౌకర్యార్థం రూ.24 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మిస్తున్న మరుగుదొడ్లకు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శంకుస్థాపన చేశారు.ఎనిమిది యూనిట్ల మరుగుదొడ్లను నిర్మించి త్వరలోనే భక్తులకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బూసి జయలక్ష్మి,కంఠంశెట్టి శ్రీనివాస్,ఎంపీటీసీ సిద్దంశెట్టి వీర వెంకట సత్యనారాయణ, ధరణాల రామకృష్ణ, చింతం మోహన్ కృష్ణ కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజవొమ్మంగిలో చిన్నారుల హెూలీ సంబరాలు



**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్:**రాజవొమ్మంగి మండలంలో హెూలీ పండుగను పెద్దలు పిల్లలు ఉత్సాహంగా జరుపుకున్నారు.రాజవొమ్మంగి వాల్మీకి నగర్‌లో శుక్రవారం ఉదయాన్నే చిన్నారులు హెూలీ సందర్భంగా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకొని కేరింతలు కొడుతూ హెూలీ పండుగ కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నారులు పెద్దలు హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈఏడాదంతా సుఖ సంతోషాలతో ఆనందంగా గడపాలని కోరుకున్నారు. మండలంలోని వాడ వాడలా హెూలీ సంబరాలు జరుపుకున్నారు.

# నేడు జిఎస్ఎల్‌లో వెదురు సాగుపై శిక్షణా కార్యక్రమము

**- హాజరుకానున్న 15 మంది ఉద్యానవన అధికారులు, 100 మంది అభ్యుదయ రైతులు**

**- ఆసక్తి కలిగిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి**

**- జిల్లా ఉద్యానవన అధికారి సుజాత కుమారి**



**రాజమహేంద్రవరం / రాజానగరం,మేజర్‌న్యూస్ :** ఉద్యానవన పంటలు సాగు చేసే రైతులపొలాలలో వెదురు సాగు విస్తీర్ణంను పోత్సహించుటకు రాష్ట్ర స్థాయి ఒకరోజు శిక్షణా కార్యక్రమము తూర్పు గోదావరి జిల్లా దివాన్ చెరువు సమీపంలోని జి ఎస్ ఎల్ హాస్పిటల్ ఆడిటోరియంలో మార్చి 15 వ తేది శనివారం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉద్యానవన అధికారి బి సుజాత కుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియచేసారు. జాతీయ వెదురు మిషన్ ద్వారా వెదురుసాగును పోత్సహించుటకు రాష్ట్ర స్థాయి అవగాహనా సదస్సు నిర్వహించుటకు ఉద్యాన అధికారులకు మరియు ఆసక్తిగల అభ్యుదయ రైతుల కోసం ఒక రోజు శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా ఉద్యానవన శాఖ అధ్వర్యంలో ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ శిక్షణా కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి 15మంది ఉద్యానవనశాఖ అధికారులు,100 మంది అభ్యుదయ రైతులు, గ్రామ ఉద్యానవన సహాయకులు తదితరులు పాల్గొనడం జరుగుతుందని పేర్కొన్నారు. ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో భాగంగా తొలుత సాంకేతిక నిపుణులు అధ్వర్యంలో సాంకేతిక శిక్షణ , అనంతరం మధ్యాహ్నం నుంచి క్షేత్ర స్థాయిలో పర్యటన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్షేత్ర స్థాయిలో పరిశీలనకు అటవీ శాఖ వారి అకాడమీ మరియు అటవీ పరిశోధనా స్థానములో వివిధ వెదురుసాగు రకాలను పరిశీలించుట, నర్సరీల సందర్శన ద్వారా అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. కావున ఆసక్తి గల రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఈ కార్యక్రమంలో పాల్గొనాలని సుజాత కుమారి కోరారు. ఒకరోజు శిక్షణా కార్యక్రమంలో తూర్పు గోదావరి జిల్లా కలెక్టరు పి. ప్రశాంతి,రాష్ట్ర ఉద్యానవనశాఖ జాయింట్ డైరెక్టర్‌డా.ఏపి. దేవముని రెడ్డి, రాష్ట్ర అటవీ అకాడమీ డైరెక్టరు విజయకుమార్ , కొన్బాక్ ( KONBAC) డైరెక్టరు సంజీవ్ కార్డే , రాష్ట్ర సేరీకల్చర్ -సేల్వి కల్చరిస్ట్ శ్రీనివాసులు, జిల్లా సుక్ష్మసేద్య నీటి సంస్థ ప్రాజెక్టు డైరెక్టరు ఏ.దుర్గేష్ తదితరులు పాల్గొని వారి అమూల్య సూచనలు,సలహాలు రైతులకు ఇవ్వడం జరుగుతుందని సుజాత కుమారీ పేర్కొన్నారు.

## ఈ నెల 18న మిడ్డే మీల్స్ వర్కర్స్ ఛలో విజయవాడ



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎపి మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో మార్చ్18న జరిగే ఛలో విజయవాడను జయప్రదం చేయాలని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల ఈశ్వరి పిలుపునిచ్చారు. శుక్రవారం పెద్దాపురం యాసలపు భవనంలో మిడ్డే మీల్క్ వర్కర్స్ విస్తృత సమావేశం కరక సుబ్బలక్ష్మీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ల ఈశ్వరి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వం చిన్నచూపుతో వ్యవహరిస్తుందన్నారు. విద్యార్థులకు మంచి భోజనం పెట్టాలన్న ఆలోచన మంచిదేనని, ఆ భోజనం వండడానికి అవసరమైన డబ్బులు ప్రభుత్వం ఇవ్వాలని, మెనూ చార్జీలు పెంచాలని, ఆమె డిమాండ్ చేశారు. ఇప్పటికే భోజనాలు పెట్టడానికి అప్పుల భారంతో సతమతమవుతున్నామని, సత్వరమే మెనూ చార్జీలు పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గుర్తింపు కార్డులు, హెల్త్ కార్డులు ఇవ్వాలని, కనీస వేతనం అమలు చేయాలని, రాజకీయ వేధింపులు ఆపాలని, ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మేడిశెట్టి వెంకటకుమారి, బోట్టా లక్ష్మీ, కరక లక్ష్మ, గాడి సత్యవతి, దుర్గ, లక్ష్మీ, చంద్రవదన, అమ్ములు, సిఐటియు నాయకులు డి.క్రాంతికుమార్, సూరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సిఆర్పిల వేతనాలు పెంపుదల, ఉద్యోగ భద్రత కోసం కృషి చేస్తా

**- ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం**



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సిఆర్పిల వేతనాలు పెంపుదల, ఉద్యోగ భద్రత కోసం కృషి చేస్తానని ఎమ్మెల్సీ పేరాబత్తుల.రాజశేఖరం హామీ ఇచ్చారు. శుక్రవారం కాకినాడ టీడీపీ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల.రాజశేఖరం వారిని ఏపీ సీఆర్పిల ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా తరుపున విజయోత్సవ అభినందన సభ ఏర్పాటు చేసి జ్ఞాపిక ను అంద చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ పేరాబత్తుల.రాజశేఖరం మాట్లాడుతూ సిఆర్పిల వేతనాలు పెంపుదల, ఉద్యోగ భద్రత కు ఇన్సూరెన్స్ ను ప్రభుత్వం ద్వారానే చేసేలా గౌరవ ముఖ్యమంత్రి వారి దృష్టి కి తీసుకు వెళతానని హామీ ఇచ్చారు. ఆంధ్ర ప్రదేశ్ ఏపీ సీఆర్పిల సంఘం అధ్యక్షులు రాంజి ప్రసాద్ మాట్లాడుతూ సమగ్ర శిక్ష లో సీఆర్పిలు కు వేతనాలు పెరగలేదన్నారు. 2024 లో నెలరోజుల పాటు సమ్మె చేసిన అప్పటి వైసిపి ప్రభుత్వం సిఆర్పి లకు వేతనాలు పెంచకుండా కొన్ని విభాగాలకు మాత్రమే వేతనాలు పెంచారని అన్నారు సీఆర్పిలు సమస్యలను గౌరవ ఎమ్మెల్సీ గారు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వెలుగు టీచర్స్ ఫెడరేషన్ ఫౌండర్ పిల్లా. వెలుగు జ్యోతి, చేయూత స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ డాక్టర్. రవికుమార్, యంగ్ మైండ్స్ స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ చిన్న మాస్టర్ పిఆర్థియు జిల్లా అధ్యక్షులు, ఏపీ సీఆర్పిల రాష్ట్ర అధ్యక్షుడు రాంజీ ప్రసాద్,రాష్ట్ర భరోసా కన్వీనర్ రాజేంద్ర కుమార్‌తో పాటుగా కాకినాడ జిల్లా అధ్యక్షులు టి. మీరాసాహెబ్,జిల్లా నాయకులు, సీఆర్పిలు అంబేద్కర్ కోనసీమ జిల్లా నాయకులు, సీఆర్పిలలు,తూర్పుగోదావరి జిల్లా నాయకులు పాల్గొని సభను విజయవంతం చేశారు.